కేసీఆర్ కృషి ఫలితమే ఎస్సీ వర్గీకరణ

- రాష్ట్రం ఏర్పాటు కాగానే వర్గీకరణకు మద్దతుగా అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం
- మాదిగ నేతల బృందంతో ప్రధానిని కలిసి తీర్మాన కాపీని అందించిన కేసీఆర్
- మాదిగ పోరాట అమరులను ఆదుకున్నదీ బీఆర్ఎస్సే
- వర్గీకరణను కాంగ్రెస్ విస్మరించింది
- ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నం
- స్కిల్ యూనివర్సిటీకి కూడా బీఆర్ఎస్ మద్దతు : హరీశ్‌రావు

హైదరాబాద్, ఆగస్టు 1(నమస్తే తెలంగాణ): ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణంగా స్వాగతిస్తున్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. దీంతో వర్గీకరణపై మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ చేసిన కృషి ఫలించిందని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో తొలి సారిగా ఏకగ్రీవ తీర్మానం చేసి, ఆ తీర్మానాన్ని ప్రధాన మంత్రికి అందజేసిందే కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమని గుర్తుచేశారు. గురువారం ఆయన శాసనసభలో ఎస్సీ వర్గీకరణ అంశంపై మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ప్రభుత్వం ఏర్పాటుకాగానే నాటి ముఖ్య మంత్రి కేసీఆర్ 2014 నవంబర్ 29న ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఏకగ్రీవ తీర్మానం చేశారని చెప్పారు. అంతేకాకుండా కేసీఆర్ నాటి మాదిగ నేతలను వెంట తీసుకెళ్లి ప్రధాన మంత్రిని కలిసి వర్గీకరణ ఆవశ్యకతను వివరించి, తీర్మాన కాపీని అందజేశారని తెలిపారు. నాడు ప్రధాని కూడా కేసీఆర్ చెప్పిన అంశంపై సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ పోరాటం ఎంతో సుదీర్ఘమైన దని, ఎంతోమంది ప్రాణాలు అర్పించారని ఆవేదన వ్యక్తంచేశారు. అమరుల కుటుంబా లను, బాధితులను బీఆర్ఎస్ పార్టీ, బీఆర్ఎస్ ప్రభుత్వం అదుకొని అండగా నిలిచిందని పేర్కొన్నారు. ఉద్యమానికి మద్దతుగా గాంధీభ వన్‌లో పెట్రోలు పోసుకొని ఆత్మాహుతికి పాల్పడితే నాటి కాంగ్రెస్ ప్రభుత్వం వారిని పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే బాధితులకు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆ కుటుంబాలను అదుకున్నదని తెలి పారు. ఎస్సీ వర్గీకరణ చేయకుండా కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ద్రోహం చేసిందంటూ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో పెద్ద ఎత్తున మాదిగలు గాంధీభవన్‌కు వచ్చి పోరాటం చేసిన రోజులను గుర్తు చేసుకోవాలని సూచిం చారు. ఏదిఏమైనా దశాబ్దాల కల నెరవేరిన సందర్భమని, చాలా సంతోషకరమైన రోజు అని చెప్పారు. ఎస్సీ వర్గీకరణతోపాటు స్కిల్ యూనివర్సిటీకి కూడా తమ పార్టీ మద్దతు ఇస్తున్నదని స్పష్టంచేశారు.

స్పీకర్ వర్సెస్ హరీశ్‌రావు

ఎస్సీ వర్గీకరణ, ఇతర అంశాలపై సభలో బీఆర్ఎస్ నుంచి ఎవరు మాట్లాడాలి? ఎవరికి మైక్ ఇవ్వాలి? అనే అంశంపై స్పీకర్‌కు, మాజీ మంత్రి హరీశ్‌రావుకు మధ్య కాసేపు వాగ్వాదం జరిగింది. ఒక అంశంపై ప్రతిపక్షం నుంచి ఎవరు మాట్లాడుతారో పేరు తీసుకొని వారికి మైక్ ఇచ్చే సంప్రదాయం సభలో ఉన్న దని, కానీ ఇప్పుడు సభా సంప్రదాయాలను తుంగలో తొక్కుతున్నారంటూ హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనిపై స్పీకర్ స్పందిస్తూ.. మీరు నాకు, చైర్‌కు నేర్పించాల్సిన అవసరం లేదని అన్నారు. హరీశ్‌రావు మాట్లా డాలని, ఎస్సీ వర్గీకరణ తప్ప మరే అంశంపై మాట్లాడితే వెంటనే మైక్ కట్ చేస్తానని స్పష్టం చేశారు. హరీశ్‌రావు ఎస్సీ వర్గీకరణపై మాట్లా డటం పూర్తయిన తర్వాత రెండు రోజులపాటు సభలో జరిగిన పరిణామాలను ప్రస్తావించే ప్రయత్నం చేశారు. 'నిన్న, ఈ రోజు సభ జరి గిన తీరు మా హృదయాలను గాయపరిచింది' అని హరీశ్‌రావు అనగానే మైక్ టక్కున కట్ అయిపోయింది.

స్పీకర్, హరీశ్ మధ్య సంవాదం

స్పీకర్: ఎస్సీ వర్గీకరణ అంశంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ నుంచి ఎవరు మాట్లాడుతారో డిసైడ్ చేసి చెప్తే అవకాశం ఇస్తాను. ఒకవేళ ఎస్సీ వర్గీక రణ అంశం కాకుండా మరో విషయం మాట్లాడితే మైక్ కట్ చేస్తా.. ఈ విష యాన్ని ముందే చెప్తున్నా.

హరీశ్‌రావు: శాసనసభాపక్షం తరుపున సభా సంప్రదాయ ప్రకారం పార్టీ తరు పున ఎవరు మాట్లాడుతారో ఆ పార్టీని అడిగి, వాళ్లు ఎవరికి సూచిస్తే వాళ్లకు మైక్ ఇచ్చే సంప్రదాయం ఉన్నది. కానీ మీరు సభా సంప్రదాయాల ప్రకారం అవకాశం ఇవ్వడం లేదు.

స్పీకర్: ఈ సభలో ప్రతి సభ్యుడికి మాట్లాడే అర్హత ఉన్నది. మీరు(హరీశ్ రావు) చైర్‌కు(స్పీకర్ కుర్చీకి) నేర్పించాల్సిన అవసరం లేదు. మీకు అవ కాశం ఇచ్చిన మాట్లాడండి అంతే. నాకు నేర్పించాల్సిన అవసరం లేదు, చైర్‌కు నేర్పించాల్సిన అవసరం లేదు. మీరు మాట్లాడండి.

హరీశ్‌రావు: సభలో అందరికీ మాట్లాడే హక్కు ఉన్నప్పటికీ ఏదైనా ఒక అంశంపై ప్రధాన ప్రతిపక్షం నుంచి ఎవరు మాట్లాడుతారో అని అడిగి, ఆ ప్రధాన ప్రతిపక్షం ఇచ్చిన పేరు తీసు కొని వారికి అవకాశం ఇచ్చే సంప్ర దాయం సభలో ఉన్నది. కానీ, సభా సంప్రదాయాలను తుంగలో తొక్కి నందుకు నిరసన తెలియజేస్తున్నాను. అంతిమంగా పాండవులే గెలుస్తారు, న్యాయమే గెలుస్తది, ధర్మమే నిలబడు తది. ఈ రోజు మీకు మందబలం, అధికారం ఉన్నదని అహంకారంతో చేస్తున్న పనుల్ని ప్రజలు గమనిస్తు న్నారు. మీకు తప్పకుండా గుణ పాఠం చెప్పే రోజు వస్తది' అని అని హరీశ్‌రావు అధికార పక్షాన్ని హెచ్చరించారు.

చీఫ్ మినిస్టర్ కాదు.. చిల్లర మినిస్టర్

రేవంత్‌రెడ్డి చీఫ్ మినిస్టర్‌గా కాకుండా, చిల్ల రగా మాట్లాడే చీప్ మినిస్టర్‌గా వ్యవహరిస్తు న్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిప డ్డారు. ఈ మేరకు గురువారం ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'నాకు మంత్రి పదవి ఎవరి భిక్ష వల్లనో రాలేదు. సోనియాగాంధీ కోరిక మేరకు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చేరాము తప్ప పదవుల కోసం కాదు. నాకు మంత్రి పదవి వచ్చినప్పుడు టీఆర్ఎస్‌లోనే ఉన్నావు. ఆ ఊరేగింపులోనూ ఉన్నావు. తెలంగాణకు జరు గుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ మంత్రి పద వికి రాజీనామా చేసినప్పుడు కూడా నా వెనకే ఉన్నావ్.. నిక్కి నిక్కి చూశావ్. ఇదంతా నీ కండ్ల ముందు జరిగిందే. కానీ ఇవేమీ తెలియ నట్టు చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నావు. పదవులు, విలువల గురించి మాట్లాడే హక్కు నీకెక్కడిది రేవంత్‌రెడ్డి. తెలంగాణ ఉద్యమంలో పదవు లను గడ్డిపోచలుగా త్యజించిన చరిత్ర మాది. పూటకో పార్టీ మారిన రాజకీయ చరిత్ర నీది. పదవుల కోసం పెదవులు మూసుకున్న చరిత్ర నీది. ముఖ్యమంత్రి అయినప్పటికీ హుందాగా ప్రవర్తించడం లేదు. చీఫ్ మినిస్టర్‌గా కాకుండా, చిల్లరగా మాట్లాడే చీప్ మినిస్టర్‌గా వ్యవహరిస్తున్నారు' అని ట్వీట్ చేశారు.

చిత్తశుద్ధితో బీఆర్ఎస్ కృషి

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పును బీఆర్ఎస్ స్వాగతిస్తు న్నది. ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ చిత్తశుద్ధితో కృషి చేసింది. మిగతా రాజకీయ పార్టీలన్నీ ఓట్ల రాజకీయం చేశాయి. బీఆ ర్ఎస్ అధినేత కేసీఆర్ ఒక్కరే ఈ అంశాన్ని సామాజిక న్యాయ కోణంలో ఆలోచించారు. అందుకే బీఆర్ఎస్ అధి కారంలోకి రాగానే అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై తీర్మానం చేశారు. ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీకి లేఖ ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణ తన బాధ్యత అని కేసీ ఆర్ అసెంబ్లీలో చెప్పారు. ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పించటం శుభపరిణామం. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే వర్గీకరణ ప్రక్రియను ప్రారంభించాలి. బీఆర్ఎస్ తరపున ప్రభుత్వానికి సహకారం ఉంటుంది.

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు

స్వాగతిస్తున్నాం

ఎస్సీ వర్గీకర ణపై సుప్రీంకోర్టు చారిత్రక తీర్పుని వ్వడం శుభపరి ణామం. ఈ తీర్పును స్వాగతి స్తున్నాం.ఎమ్మా ర్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగకు శుభాకాంక్షలు. తెలంగాణ ఉద్యమం నుంచి ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపాం. సుప్రీంతీర్పు ఆధారంగా తెలం గాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ప్రక్రి యను ప్రారంభించాలి.

-మాజీ ఎంపీ వినోద్‌కుమార్

చిరకాల వాంఛ

సుప్రీం తీర్పుతో మా బిడ్డల చిరకాల వాంఛ నెరవే రింది. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృత జ్ఞతలు. తెలంగాణ ఉద్యమం నుంచి బీఆ ర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఈ పోరాటా నికి వెన్నుదన్నుగా నిలిచారు. కేసీఆర్ చేసిన కృషిని మాదిగ సమాజం గుండెల్లో పెట్టుకుంటుంది. అమరుల ఆత్మలు సుప్రీం కోర్టు తీర్పుతో హర్షిస్తాయి.

- ఎమ్మెల్యే మాణిక్‌రావు

పోరాటం ఫలించింది

సుప్రీం తీర్పుతో మాదిగలు చేసిన పోరాటం ఫలించిం ది. ఎస్సీ వర్గీకర ణకు బీఆర్ఎస్ చిత్త శుద్ధితో కృషి చేసింది. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ను గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వర్గీకరణ ప్రక్రియను ప్రారంభించాలి.

- రాజ్యసభ సభ్యుడు రవిచంద్ర

కల నెరవేరిన రోజు

ఎస్సీ వర్గీకర ణకు అనుకూ లంగా సుప్రీం తీర్పు చారిత్రాత్మ కమైనది.మాది గల దశాబ్దాల కల నెరవేరిన రోజు. మాదిగ జాతి పోరాట ఫలితం, అమరుల త్యాగ ఫలితం, మంద కృష్ణమాదిగ అలు పెరుగని పోరాటమే ఈ తీర్పు విజయం.

- కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డి

అమరులైన బిడ్డలకు అంకితం

అధర్మం తాత్కాలికంగా గెలిచినా ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుందని ఆనాడు కన్నీళ్లతో ఇక్కడి నుంచి వెళ్లిపోయాం. ఈ విజయం కోసం 30 ఏండ్లు తపనతో కూడిన పోరాటం చేశాం. అమరులైన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి బిడ్డ లకు ఈ విజయం అంకితం. ఉద్యమాన్ని దెబ్బతీసే కుట్రలు జరిగాయి. కొంతమంది వెన్నుపోటు పొడిచారు. ఎన్నో రాజ కీయ పార్టీలు, వ్యక్తులు మా వైపు నిలబడ్డారు. న్యాయాన్ని, ధర్మాన్ని బతికించడం కోసం మా వైపు నిలబడ్డ అందరికీ ధన్యవాదాలు. సమాజంలో పెద్దలు, మీడియాకు కృతజ్ఞతలు. ప్రధాన న్యాయమూర్తులతోపాటు, ఇతర న్యాయమూ ర్తులకు ధన్యవాదాలు. మాకు అండగా నిలబడ్డ ప్రధాని మోదీ, అమిత్‌షా, భుజాన వేసు కొని మా వైపు ఉన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి కృతజ్ఞతలు. చంద్రబాబు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందన్న నమ్మకం మాకు ఉంది. సుప్రీంకోర్టు తాజా తీర్పును తెలుగు రాష్ట్రాల్లో విద్య, ఉద్యోగ నియామకాల్లో అమలు చేయాలి. ప్రభు త్వాల దగ్గర ఎస్సీ జనాభా లెక్కలు ఉన్నాయి కాబట్టి ప్రస్తుత ఉద్యోగ నియామకాల్లో కూడా అమలు చేయాలి.

- ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

50 ఏండ్ల కల నెరవేరింది

50 ఏండ్ల ఎస్సీ వర్గీకరణ కల నెరవే రింది. ఈ వర్గీకరణ ఏ వర్గానికి వ్యతి రేకం కాదు. అంద రికీ సమన్యాయం, సమధర్మం కోసమే ఈ తీర్పు. ఇది చరి త్రలో నిలిచిపోయే రోజు. వర్గీకరణకు కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు.

- మంత్రి దామోదర రాజనర్సింహ

అన్ని పార్టీల సంఘీభావం

ఎస్సీ వర్గీకర ణకు అన్ని రాజ కీయ పార్టీలు సంఘీభావం తెలి పాయి. తెలుగు దేశం, బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభు త్వాలు వర్గీకరణకు ఏకగ్రీవ తీర్మానం చేశాయి. సుప్రీం తీర్పున అందరూ ఆహ్వానించాలి.

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

త్యాగాల ఫలితమే తీర్పు

ముప్పై ఏండ్లుగా మాదిగలు పడు తున్న ఆవేదనను సుప్రీం కోర్టు న్యాయమూర్తులు అర్థం చేసుకుని తీర్పు ఇచ్చారు. ఈ తీర్పులో ఎటు వంటి రాజకీయ ప్రమేయం లేదు. పార్లమెంటులో బిల్లు పెడుతామని రాజకీయ పార్టీలు మోసం చేశాయి. ఎంతో మంది మాదిగ బిడ్డల త్యాగాల ఫలితమే వర్గీకరణ తీర్పు.

- ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్

ఎస్సీ వర్గీకరణకు సహకరించినందుకు గురువారం తెలంగాణభవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు, మాజీ మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నేత వంగపల్లి శ్రీనివాస్ తదితరులు

మాదిగల దశాబ్దాల కల సాకారం

- సుప్రీం బెంచ్ గ్రీన్ సిగ్నల్
- దళితవర్గాల్లో హర్షాతిరేకాలు
- వర్గీకరణకు బీఆర్ఎస్ అండ

హైదరాబాద్, ఆగస్టు1 (నమస్తే తెలంగాణ): దశాబ్దాల పోరాటం ఫలించింది. ఎస్సీ వర్గీకరణకు ఎట్టకేలకు మార్గం సుగమమైంది. ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించే అధికారం రాష్ట్రాలకు ఉందని దేశ అత్యున్నత న్యాయ స్థానం దళితజాతికి తీపికబురు అందించింది. ఈ మేరకు 7సభ్యులతో కూడిన బెంచ్ తీర్పు ను వెలువరించడంతో దళితవర్గాల్లోనే కాకుం డా, రాజకీయవర్గాల్లోనూ సర్వత్రా హర్షాతిరే కాలు వ్యక్తమవుతున్నాయి.

ఎస్సీలకు రాజ్యాంగబద్ధంగా 15 శాతం రిజర్వేషన్ అమలవుతున్నది. ఆ కోటాలో మాలలే ఎక్కువగా లబ్ధి పొందుతున్నారనే చర్చ 1970లోనే మొదలైంది.జనాభాపరం గా మాలలకన్నా మాదిగల సంఖ్య ఎక్కువై నా, విద్యా, ఉద్యోగావకాశాల్లో మాదిగలు చాలా తక్కువ స్థాయిలో ఉన్నారనేది వర్గీకర ణ ఉద్యమానికి మూలం. అన్యాయంపై మాదిగలు పోరుబాట పట్టడంతో 1995లో అప్పటి ప్రభుత్వం జస్టిస్ రామచంద్రరాజు కమిషన్‌ను నియమించింది.మాదిగల వాదన నిజమేనని సమర్థిస్తూ ఆ కమిషన్ 1996లో నివేదికను సమర్పించగా, 1997జూన్‌లో ఆనాటి తెలుగుదేశం (ఎన్టీఏ భాగస్వామ్యం) ప్రభుత్వం 15శాతం ఎస్సీ కోటాను ఏ, బీ, సీ, డీగా విభజిస్తూ జీవోను విడుదల చేసింది. 'ఏ' గ్రూపులో రెల్లి, దాని అనుబంధ కులాలు సహా మొత్తం 12 కులాలను కలుపుతూ వారికి ఒక శాతం కోటాను ఇచ్చారు.

'బీ' గ్రూపులో మాదిగ, దాని ఉపకులాలు మొత్తం 18 కులాలను చేరుస్తూ వారికి 7శాతం కోటాను కేటాయించారు.

'సీ' లో మాల, దాని ఉపకులాలు మొత్తం 25 కులాలను చేరుస్తూ వారికి 6శాతం కోటా ఇచ్చారు.

'డీ' లో ఆది ఆంధ్రులతో మొత్తం 4 కులా లను చేర్చి, 1శాతం కోటా నిర్ణయించారు.

ఇందులో ఆనాటికి ఏ,బీ గ్రూపుల కులా లు తక్కువ లబ్ధిపొందాయని, సీ, డీ గ్రూపుల కులాలు జనాభాశాతానికి మించి లబ్ధిని పొం దాయని గుర్తించారు. 2000 సంవత్సరంలో ఏపీ ప్రభుత్వం ఎస్సీలను వర్గీకరిస్తూ రిజర్వే షన్ల హేతుబద్ధీకరణ అనే చట్టం చేసింది. అవి భాజిత ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఈ చట్టాన్ని ఏక గ్రీవంగా ఆమోదించగా, అప్పటి రాష్ట్రపతి కేఆర్ నారాయణన్ ఆమోదంతో అమల్లోకి వచ్చింది. ఎస్సీలను ఏ, బీ, సీ, డీ గ్రూపు లుగా వర్గీకరిస్తూ,వెనుకబాటుతనం, జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కోటాను అమలు చేశారు. 2004 నవంబర్‌లో సుప్రీంకోర్టు దాన్ని కొట్టివేయడంతో ఈ చట్టానికి మరో సారి చుక్కెదురైంది. ఎస్సీ కులాల జాబితాలో జోక్యం, పునర్‌వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదని తేల్చిచెప్పింది. నాటి నుంచి ఈ పంచాయతీ పెండింగ్‌లోనే ఉన్నది. తాజాగా సుప్రీంకోర్టుకు చెందిన 7 సభ్యుల ధర్మాసనం ఎస్సీ రిజర్వేషన్‌ను వర్గీకరణ చేసు కునే అధికారం రాష్ట్రాలకు ఉందని తేల్చిచెప్ప డంతో దళితవర్గాల్లో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

దశాబ్దాల పోరాటం..

ఎస్సీ వర్గీకరణ అమలుకు దళితవర్గాలు దశాబ్దాలుగా అలుపెరగని పోరాటం చేస్తూనే ఉన్నాయి. ఎన్నికలప్పుడు జాతీయ పార్టీలు హామీ ఇవ్వడం, అధికారంలోకి వచ్చాక అట కెక్కించడం పరిపాటి. 2004లో వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి ప్రభుత్వం రాజ్యాంగ సవరణ కోరు తూ అసెంబ్లీలో తీర్మానం చేయగా, దానికి ప్రతిస్పందనగా సామాజిక న్యాయం, సాధికా రత మంత్రిత్వ శాఖ ఉషా మెహ్రా కమిషన్‌ను ఏర్పాటు చేసింది. 2008 మేలో అప్పటి మంత్రి మీరాకుమార్‌కు కమిషన్ నివేదికను సమర్పించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 341ని సవరించాలని, ఆ ఆర్టికల్‌లో 3వ క్లాజును చేర్చడం ద్వారా, రాష్ట్ర అసెంబ్లీలు ఏకగ్రీవ తీర్మానం చేసిన పక్షంలో కులాల వర్గీ కరణను పార్లమెంటును ఆమోదించవచ్చని కమిషన్ సిఫార్సు చేసింది. కానీ కేంద్రంలోని కాంగ్రెస్ దానిని పట్టించుకోలేదు. 2014 ఎన్నికలప్పుడు తాము అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రకటించిన మోదీ అండ్ బీజేపీ నేతలు ఇప్పటి వరకూ దానిని పట్టించుకోలేదు. గతే డాది నవంబర్‌లో హైదరాబాద్ వేదికగా నిర్వ హించిన విశ్వరూప సభ వేదికగా ఎస్సీవర్గీకర ణపై సానుకూల నిర్ణయం తీసుకుంటామని ప్రధాని మోదీనే వాగ్దానం చేశారు. ఆ తరు వాత వర్గీకరణ అంశంపై మళ్లీ కమిటీ వేస్తా మని ప్రకటించారు. 2నెలలకు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని పరిష్కరించేందుకు కేబినెట్ సెక్రటరీ రాజీవ్ గౌబా నేతృత్వంలో 5సభ్యుల కమి టీని కేంద్ర ప్రభుత్వం నియమించి చేతులు దులుపుకున్నది. ఇప్పటికీ ఆ కమిటీ అతీగతి లేకుండా పోయింది.

వర్గీకరణకు కేసీఆర్ బాసట

ఎస్సీ వర్గీకరణకు ఉద్యమకాలం నుంచే కేసీఆర్ బాసటగా ఉన్నారు. రిజర్వేషన్ల వర్గీ కరణ ప్రాధాన్యతపై గళాన్ని వినిపించారు. దళితవర్గాలు చేసిన ధర్నాల్లోనూ పాలుపం చుకున్నారు. 2014లో పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపరిచి మద్దతు తెలిపారు. అధికా రంలోకి వచ్చిన అనంతరం ఎస్సీ వర్గీకరణ కోసం 2014 నవంబర్ 29న అసెంబ్లీలో తీర్మానం చేశారు. 2016 మే11వ తేదీన ప్రధాని నరేంద్రమోదీని స్వయంగా కలిసి ఎస్సీ వర్గీకరణ సమస్యను పరిష్కరించాలని విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను 2017లో తీసుకొచ్చారు.

ఎస్సీ వర్గీకరణకు సుప్రీం పచ్చజెండా

మొదటిపేజీ తరువాయి...

సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల ధర్మా సనం ఇచ్చిన తీర్పును రాజ్యాంగ ధర్మా సనం ఈ సందర్భంగా కొట్టివేసింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృ త్వంలో జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పంకజ్ మిథల్, జస్టిస్ సతీశ్‌చంద్ర మిశ్రా, జస్టిస్ బేలా ఎం త్రివేదితో కూడిన రాజ్యాంగ ధర్మాసనం 565 పేజీల సుదీర్ఘ తీర్పును వెలువరించింది. అయితే, ధర్మాసనంలోనే భాగమైన జస్టిస్ బేలా ఎం త్రివేది మాత్రం ఈ తీర్పుతో విభేదించారు. రిజర్వేషన్లకు సంబంధించి చట్టాలు చేయడానికి, కులాలు, తెగల వర్గీకరణ, విభజన చేయడా నికి రాష్ట్రాలకు చట్టబద్ధమైన అధికారం లేదని ఆమె పేర్కొన్నారు.

వర్గీకరణ రాజ్యాంగ ఉల్లంఘన కాదు

కేసు విచారణ సందర్భంగా ధర్మాసనం.. షెడ్యూల్డ్ కులాల్లో వర్గీకరణ చేపట్టవచ్చా? 2004 నాటి సుప్రీం తీర్పు సరైనదా? అనే అంశాలను ముఖ్యంగా పరిశీలించి తీర్పునిచ్చింది. చారిత్రక ఆధారాల ప్రకారం అన్ని షెడ్యూల్డ్ కులాలు సజాతీయ తరగతికి చెంది నవి కావని ధర్మాసనంలోని న్యాయమూర్తులు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ మిశ్రా అభిప్రాయపడ్డారు. ఎస్సీ కులాల వర్గీకరణ రాజ్యాంగంలోని 14, 341(2) అధికరణల ఉల్లంఘన కిందకు రాబోదని పేర్కొన్నారు. ఎస్సీల్లోని ఏదైనా కులానికి ప్రత్యేక ప్రయోజ నాలు, ప్రాధాన్యం కల్పిస్తే మాత్రమే 341(2)ను ఉల్లంఘించినట్టు అవుతుందని తెలిపారు. వర్గీకరణ జరపకుండా రాష్ట్రాలను నియంత్రించేలా 15, 16వ అధికరణలు అడ్డు కోవడం లేదని చెప్పారు. రిజర్వేషన్లపై మండల్ తీర్పును ప్రస్తావిస్తూ.. వర్గీకరణ కేవలం ఓబీసీ కులాలకు మాత్రమే పరిమితం కాదని పేర్కొన్నారు.

న్యాయసమీక్షకు లోబడే

షెడ్యూల్డు కులాల్లోని వివిధ ఉపకులాలు వేర్వేరు స్థాయిల్లో కొనసాగుతున్నందు వల్ల మరింత అర్థమయ్యే రీతిలో వర్గీకరించవచ్చని ధర్మాసనం స్పష్టం చేసింది. ఉపకులాల ప్రాతి నిధ్యం, వెనుకబాటుతనం ప్రాతిపదికగా రాష్ట్రాలు వర్గీకరణ చేయవచ్చని, అయితే, ఈ ప్రాతిపదికను రాష్ట్రాలు ఆధారాలతో నిరూ పించాల్సి ఉంటుందని కోర్టు పేర్కొన్నది. వెను కబాటుతనానికి ప్రభుత్వ ఉద్యోగాలు సూచి కగా ఉపయోగిస్తున్నందున ప్రభుత్వ ఉద్యో గాల్లో ఆయా కులాల ప్రాతినిధ్యానికి సంబం ధించిన సమాచారాన్ని రాష్ట్రాలు సేకరించా లని తెలిపింది. ఇష్టానుసారం, రాజకీయ ప్రయోజనాల ప్రకారం చేయడానికి వీలులే దని, ఇది న్యాయ సమీక్షకు లోబడి ఉంటుం దని కోర్టు స్పష్టం చేసింది.

ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకూ క్రిమీలేయర్

ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలోనూ క్రిమీలేయర్ విధానం వర్తింపజేయాలని జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన కొందరు మాత్రమే రిజర్వేషన్ల ఫలా లను పొందుతున్నారని అన్నారు. ఎస్సీల్లోని క్రిమీలేయర్‌కు చెందిన పిల్లలను, పారిశుధ్య పనులు చేస్తూ దుర్భర దారిద్ర్యంతో కొట్టుమి ట్టాడే వారి పిల్లలతో సమానంగా పరిగణిం చడం సముచితం కాదని పేర్కొన్నారు. 1949లో అంబేద్కర్ ప్రసంగంలోని వ్యాఖ్య లను ఆయన ఉటంకిస్తూ 'సామాజిక ప్రజా స్వామ్యం రానిదే, రాజకీయ ప్రజాస్వామ్యం రాదని' అన్నారు. ఈ నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీల్లో క్రిమీలేయర్ వర్గాలను రాష్ట్రాలు గుర్తించి వారిని రిజర్వేషన్ పరిధి నుంచి మిన హాయించాలని ఆయన సూచించారు. జస్టిస్ విక్రమ్‌నాథ్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

సమానత్వపు హక్కు ఉల్లంఘన కాదు: జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ మనోజ్ మిశ్రా

చారిత్రకంగా పరిశీలిస్తే షెడ్యూల్డు కులాలు ఒకే జాతిగా లేరు. వీరిలో వివిధ స్థాయిల్లోని వారు ఉన్నారు. కాబట్టి వీరిని వర్గీకరించడం సమానత్వపు హక్కును వివరిస్తున్న 14వ రాజ్యాంగ అధికరణను ఉల్లంఘించినట్టు కాదు. రాజ్యాంగం 341(2) అధికరణను కూడా ఇది అతిక్రమించబోదు. 15, 16 రాజ్యాంగ అధికరణలు ఈ వర్గీకరణను అడ్డుకోబోవు. వీరి ప్రాతినిధ్యం తగిన విధంగా లేని సమయాల్లో అందుబాటులో ఉన్న సముచితమైన ఆధా రాల ప్రకారం ఉప కులాల వర్గీకరణ చేపట్టవచ్చు. అయితే, ఇది రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఉండకూడదు. అటువంటి నిర్ణయం న్యాయసమీక్షకు లోబడి ఉంటుంది.

రాజ్యాంగ ధర్మాసనంలో ఎవరి అభిప్రాయం ఏమిటీ?

అణచివేత అక్షర సత్యం: జస్టిస్ బీఆర్ గవాయ్

మరిన్ని వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వడం రాష్ట్రాల ప్రధాన విధి. ఎస్సీ, ఎస్టీ వర్గాల్లో కొందరు మాత్రమే రిజర్వేషన్ ప్రయో జనాలను పొందగలుగుతున్నారు. ఎస్సీ వర్గా ల్లోనే చాలామంది శతాబ్దాలుగా అణచివేతకు గురవుతున్నారన్నది అక్షర సత్యం. చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసుకు సంబంధించి 341వ రాజ్యాంగ అధికరణం రిజర్వేషన్ కోసం కులాన్ని గుర్తించే విషయాన్ని మాత్రమే వివరిస్తుంది. ఇక్కడ వర్గీకరణ అనేది ఒక పెద్ద గ్రూపులో వివక్షకు గురవుతున్న వర్గం వారికి సంబంధించినది.

ఓబీసీలకు అమలవుతున్నట్టే: జస్టిస్ విక్రమ్‌నాథ్

ప్రస్తుతం ఓబీసీలకు అమలవుతున్న క్రిమీ లేయర్ విధానాన్నే ఎస్సీలకు కూడా వర్తింపజే యాలి. రిజర్వేషన్ నుంచి క్రిమీలేయర్ పొందిన తర్వాత వార